FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

This question paper consists of 32 questions and 8 printed pages.

Roll No. | | | | | | | | | | | | |

Code No. 46/S/A/T

# TELUGU

## (తెలుగు)

## (205)

Day and Date of Examination ______________________

Signature of Invigilators 1. ______________________

2. ______________________

సూచనలు :

1 అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రంలోని తొలి పుటపై వేయాలి.

2 ప్రశ్నపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలిపుట పై భాగంలో పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది, లేనిది కూడ సరిచూచుకొనవలెను.

3 సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **A, B, C, D** అనే నాలుగు జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి.

4 సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయాన్ని కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు వ్రాయాలి.

5 సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.

6 ప్రశ్నపత్రం యొక్క కోడ్ నెం. **Code No. 46/S/A/T** సమాధాన పత్రం మీద రాయాలి.



firstranker.com
www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

# TELUGU

## (తెలుగు)

## (205)

సమయం : 3 గంటలు | గరిష్ట మార్కులు: 100

గమనిక:

1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు మార్కులు సూచింపబడ్డాయి.
3. నిర్దేశిత సమయంలోనే జవాబులు వ్రాయాలి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు: వీటి సమాధానాలు మీ జవాబు పత్రంలో గుర్తించండి. **10 x 1 = 10 మా.**

1. జన్మభూమి గేయ రచయిత ఎవరు?

   (A) గురజాడ (B) రాయప్రోలు

   (C) దాశరథి (D) బోయి భీమన్న

2. గాంధీజీ నిరుపేదల పాలిటి

   (A) మిత్రుడు (B) రత్నం

   (C) శాంతిదూత (D) పెన్నిధి

3. తాళ్ళపాక తిమ్మక్క తొలి తెలుగు కవయిత్రి అన్నదెవరు?

   (A) రాళ్ళపల్లి (B) వేటూరి

   (C) కృష్ణశాస్త్రి (D) విశ్వనాథ

4. అధిరోహించడం అంటే అర్థం ఏది?

   (A) దిగడం (B) ఎక్కడం

   (C) నెట్టడం (D) నడవడం



www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

5. బదరికా వనంలో ఉన్న కాసారం ఏది?

(A) కొలను (B) సారోదం

(C) నిత్యాపం (D) సారమేయం

6. చదువని వాడజ్ఞుండగు అన్నదెవరు?

(A) ప్రహ్లాదుడు (B) గురువులు

(C) హిరణ్యకశిపుడు (D) పోతన

7. "నిగూఢ గుప్తముగు విత్తం" ఏది?

(A) విద్య (B) ఉద్యోగం

(C) పని (D) డబ్బు

8. చెట్టు నుంచి ఆపిల్ పండు పడటం చూచిన శాస్త్రవేత్త ఎవరు?

(A) డార్విన్ (B) అరిస్టాటిల్

(C) న్యూటన్ (D) ఐన్స్టీన్

9. కళ అనగా

(A) ఆనందం (B) అందం

(C) కల (D) ప్రకృతి

10. జంఘాల శాస్త్రి సభలో చేసేది

(A) పాడడం (B) నాట్యం

(C) ఉపన్యసించడం (D) ముచ్చట్లు చెప్పడం



www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

**11.** శివ తాండవం వర్ణించండి **5**

లేదా

పర్యావరణ పరిరక్షణను వివరించండి.

**12.** దాశరథి ఆదర్శాలు తెలుపండి **5**

లేదా

ఇప్పటి ఎన్నికల విధానం తెల్పండి.

**13.** శ్రీరాముని సామర్థ్యం తెల్పండి. **4**

లేదా

గిరిజనుల ఆహారపు అలవాట్లు వివరించండి.

**14.** సమాచార రంగ ప్రాధాన్యం తెలపండి. **4**

లేదా

తెలుగు భాష గొప్పదనం తెలపండి.

**15.** విద్య ప్రయోజనాలు తెలపండి. **4**

లేదా

గ్రామీణ క్రీడల గురించి రాయండి.

**16.** క్రింది వాటిలో ఆరింటికి జవాబులు రాయండి. **6 x 3 = 18**

(అ) రాత అవసరం

(ఆ) పార్వతిని అలంకరించిన విధం

(ఇ) భిన్నత్వంలో ఏకత్వం

(ఈ) ఎంద్ర కొంగను చంపిన విధం

(ఉ) వేమన శతకం గురించి రాయండి.



www.FirstRanker.com

(ఊ) జాషువా రచనలు తెలపండి.

(ఎ) శిల్ప కళ గురించి రాయండి

(ఏ) దుర్గాబాయి స్థాపించిన సంస్థలు

(ఐ) విజయనగర రాజులు విధించే శిక్షలు

17. క్రింది పద్యాల్లో ఒక దానికి ప్రతి పదార్థం, తాత్పర్యం రాయండి. 5

(A) నిన్నున్ మెచ్చరు నీతి పాఠ మహిమన్నీతోడి దైత్యార్భకుల్
గన్నారన్నియును జెప్ప నేర్తురు గదా! గ్రంథార్థముల్ దక్షువై
యన్నా! యెన్నడు నీవు నీతిమతి వౌదంచు మహా వాంఛతో
నున్నాడన్నను గన్న తండ్రి! భవదీ యోత్కర్షముం జూపవే?

లేదా

(B) భూషలు గావు మర్త్యులకు భూరి మయాంగద తార హారముల్
భూషిత కేశ పాశ మృదు పుష్ప సుగంధ జలాభి షేకముల్
భూషలు గావు పూరుషుని భూషితు జేయు బవిత్రవాణి వా
గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించు నన్నియున్

18. నిడదవోలు స్టేషనులో పార్వతీశం పాట్లు తెల్పండి. 5

లేదా

పార్వతీశం చెన్నపట్టణం చేరిన విధం తెల్పండి.

19. మొక్కపాటి నరసింహ శాస్త్రి గురించి రాయండి. 4

లేదా

మార్సెయిల్స్ హోటల్‌లో పార్వతీశం అనుభవాలేవి?



firstranker.com

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

**20.** కింది వాటిల్లో రెండింటికి జవాబులు రాయండి. **2 x 3 = 6**

(అ) పార్వతీశం స్వగ్రామం

(ఆ) విదేశీయానానికి పార్వతీశం సిద్ధం అయిన విధం

(ఇ) పార్వతీశం థామస్ కుక్ వాళ్ల సాయం

**21.** కింది వాటిల్లో ఒక దాని గురించి పది వాక్యాలు రాయండి. **3**

(అ) సమాజ సంస్కరణ ఆవసరం

(ఆ) అవినీతి నిర్మూలనలో యువత పాత్ర

(ఇ) ఉద్యోగం కోరుతూ కలెక్టరుకు విన్నపం

**22.** కింది పద్యానికి భావం రాయండి. **3**

గంగి గోవు పాలు గంటెడైనను చాలు
కడివెడైన నేమి ఖరము పాలు
భక్తి గలుగు కూరు పట్టెడైనను చాలు
విశ్వదాభిరామ వినురవేమ

లేదా

కింది గద్యం లేదా దాని కింద ఉన్న ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఇందిరా గాంధీ జన్మించిన నవంబరు 19 నుంచి ప్రభుత్వం స్త్రీల అభివృద్ధికి పలు కార్యక్రమాలు ప్రారంభించింది. వితంతు, వృద్ధ మహిళలకు పింఛను ఇస్తున్నారు. ఇందిర పేరుతో పేదలకు ఉచితంగా ఇళ్లు కట్టించి ఇస్తున్నారు. ఇలాగ ఆమె పేరును పేదలు స్మరించేట్లు చేశారు.

ప్రశ్నలు:

(1) ఇందిరాగాంధీ జన్మించింది ఎప్పుడు?

(2) ప్రభుత్వం ఏ ఏ కార్యక్రమాలు చేపట్టింది?

(3) ఇందిరాగాంధీ ఎవరి హృదయాల్లో ఉంటుంది?



www.FirstRanker.com

**23.** కింది వాటిల్లో రెంటికి అర్థాలు రాసి, ఆ పలుకుబళ్లను మీ సొంత వాక్యాల్లో ప్రయోగించండి. **2 x 2 = 4**

(A) (అ) పండ్లు నూరు (ఆ) మేల్కొలుపు

(ఇ) తెల్లబోవు (ఈ) పొంగిపోవు

లేదా

(B) కింది వాటిల్లో రెంటిని వివరించి ఉదాహరణలు ఇవ్వండి.

(అ) ఊష్మాలు (ఆ) సమాసం

(ఇ) ఆకాంక్ష (ఈ) ఆగమం

**24.** ఉత్ప్రేక్ష లేక లాటాను ప్రాస అలంకారం సోదాహరణంగా వివరించండి. **2**

**25.** కంద పద్యం లక్షణాలు తెలుపండి. **3**

లేదా

"కలగి కలంగి పారె పడి గౌతమ కన్యక దక్షవాటికన్" దీనికి గణాలు గుర్తించి అది ఏ పద్యపాదమో, దాని లక్షణాలు ఏవో తెల్పండి.

**26.** కింది వాటిల్లో రెండు సమాసాలు, విగ్రహ వాక్యాలు రాయండి. **2**

(A) ఆంధ్ర భాష (B) సుఖ శాంతులు

(C) పసి పాప (D) విద్యా నిధి

**27.** కింది పదాల్లో రెంటికి సంధి విశేషాలు రాయండి. **2**

(A) కరీంద్రము (B) గుణోన్నతి

(C) స్వస్తి (D) ముజ్జగాలు

లేదా

రాముడు గుణవతియైన సతితో వనాలకు వెళ్లెను. ఈ వాక్యంలోని భాషాభాగాలు గుర్తించండి.

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

**28.** కింది వాటిల్లో ఒక దానికి వ్యుత్పత్తి - అర్థం రాయండి. **1**

(A) నృపాలుడు (B) పద్మజ

(C) ఖగము (D) ఉరగము

**29.** కింది పదాలకు ప్రకృతి-వికృతులు రాయండి. **2**

(A) వంగడం (B) దూరం

(C) కన్నె (D) ఆజ్ఞ

**30.** కింది వాటిల్లో రెంటికి నానార్థాలు రాయండి **2**

(A) శరము (B) కోటి

(C) ప్రియం (D) గుణం

**31.** మీ పాఠ్య భాగం ఆధారంగా కింది ఖాళీలు పూరించండి. **3**

(అ) మానవులంతా ________ చాటుదాం

(ఆ) 1930 సంవత్సరంలో గాంధీజీ ________ ప్రారంభించారు

(ఇ) కృష్ణుడు పేజీలు ________

**32.** కింది పదాలను నిఘంటు క్రమంలో అమర్చి, అర్థాలు రాయండి. **3**

(అ) వృక్షం (ఈ) అనురాగం

(ఆ) సంద్రం (ఉ) నైపుణ్యం

(ఇ) శార్దూలం (ఊ) ఉదరం

---



www.FirstRanker.com